ప్రజాశక్తి
శనివారం 27 డిసెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



నిరసన తెలుపుతున్న ట్రాక్టర్ యజమానులు

ఉచిత ఇసుక విధానం

అమలులో ఉందా.?

- అక్రమ కేసులు అరికట్టాలి
- ఒంగోలులో ట్రాక్టర్ యజమానుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలులో ఉన్నప్పటికీ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు ట్రాక్టర్ యజమానులు ఆరోపించారు. బనాయించిన అక్రమ కేసులు అరికట్టాలని కోరుతూ శ్రీ వారాహి ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 100 మంది ఒంగోలులో నిరసన చేపట్టారు. ఒంగోలు ఇసుక డిపో వద్ద వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలులో ఉన్నప్పటికీ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు ట్రాక్టర్ యజమానులు ఆరోపించారు. జరుగుమల్లి నుంచి ఇసుకను తీసుకొచ్చి ఇక్కడ విక్రయాలు కొనసాగిస్తున్న యార్డు వారిని పట్టించుకోకుండా తమను టార్గెట్ చేస్తున్నారన్నారు. ఇసుక డిపో సిబ్బంది పోలీసులకు సమాచారం అందిస్తూ కేసులు బనాయిస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలులో ఉందో, లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. అధికారుల వ్యవహార శైలితో 400 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఉచిత ఇసుక విధానం ఉండటంతో తాము జీవనం సాగిస్తున్నామన్నారు. ఇసుక రవాణా చేస్తూ బతుకుతున్నామని, తమ బతుకులు బుగ్గిపాలు చేయవద్దని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి.సురేష్ బాబు, ఉపాధ్యక్షులు సిహెచ్ రాజేష్ కుమార్, కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి ఉప్పు రవితేజ, భూపతి శ్రీనివాసులు, పి.ఏడుకొండలు పాల్గొన్నారు.

రెవెన్యూ ప్రక్షాళన జరిగేనా.?

- ప్రజల్లో ఎక్కువ అసంతృప్తి ఈ శాఖపైనే.!
- క్షేత్రస్థాయిలో భూసమస్యల పరిష్కారమే కీలకం
- సిఎం ఆదేశాలతో ప్రక్షాళనకు రోడ్‌మ్యాప్‌కు సన్నాహాలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

- మార్కాపురం మండలం, నాగులవరం గ్రామానికి చెందిన మల్లె మంగమ్మ తన భర్త ద్వారా వచ్చిన భూమిని రియల్‌ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించారని, ప్లాట్లు వేసి విక్రయాలు చేస్తున్నా స్థానిక అధికారులు పట్టించుకోలేదని కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ కేసు జేసీ కోర్టులో విచారణలో ఉంది. ఆమె తనకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతోంది.

- క్షేత్రస్థాయిలో రెవెన్యూ శాఖ సక్రమంగా పనిచేయనందున భూ సంబంధిత ఫిర్యాదులు పేరుకుపోతున్నాయి. సోమవారం నాడు ప్రజాఫిర్యాదుల వేదికకు వచ్చే అర్జీల్లో మూడోంతులు భూ సమస్యలపైనే ఉంటున్నాయి. అవినీతి, మితిమీరిన రాజకీయజోక్యం వంటివి రెవెన్యూ శాఖలో రాజ్యమేలుతున్నాయి. వీటి ప్రభావం పాలనపైనా స్పష్టంగా ఉంది.

ఈ తరుణంలో రెవెన్యూ శాఖపై ప్రజల్లో సంతృప్తిస్థాయిని పెంచడం ఎలా? ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చేయడం ఎలా? అనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అవినీతి లేకుండా పారదర్శకత కోసం ఏ చర్యలు తీసుకోవాలనే దానిపై తర్జనభర్జన నడుస్తోంది. ఇంకా చెప్పాలంటే రెవెన్యూశాఖను తక్షణం ప్రక్షాళన చేయాలనే ఆలోచనకు వచ్చారు. కలెక్టర్ల సమావేశంలో వచ్చిన అంశాలను బట్టి రెవెన్యూ శాఖ పనితీరు వల్లనే ప్రభుత్వానికి మైలేజీ రావడం లేదని తేల్చారు. ఎక్కువ అసంతృప్తికీ ఈ శాఖ తీరే కారణంగా భావిస్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ ప్రక్షాళనకు రోడ్‌మ్యాప్ తయారుచేసే పనిలో ఉన్నారు. రెవెన్యూశాఖ వేగవంతంగా పనిచేయలేకపోవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఏళ్ల తరబడి ఈ శాఖలో నిర్లిప్తత నడుస్తోంది. అధికారపార్టీ నేతల జోక్యం ఎక్కువగా ఉంటుంది. గ్రామాల్లో, మండలాల్లో అధికార పార్టీ నేతలకు తెలియకుండా రెవెన్యూశాఖ ఏ పని కూడా చేసే పరిస్థితి లేదు. దీని వల్ల క్షేత్రస్థాయిలో రెవెన్యూపరమైన సమస్యలు పేరుకుపోతున్నాయి. ఇక ప్రభుత్వ తీసుకునే నిర్ణయాల వల్ల కూడా కొన్ని చిక్కులు వస్తుంటాయి. నిషేధిత భూముల జాబితాలో పెట్టిన భూములపై ఏ నిర్ణయమూ తీసుకోలేకపోతున్నారు. ఎందుకు పెట్టారో కూడా యజమానులకు తెలియదు. తొలగించాలని అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. కలెక్టర్ స్థాయిలో వీటిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 22ఏ కింద చాలాచోట్ల ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్న స్థలాలను కూడా చేర్చారు. ఎప్పుడో ఇచ్చిన వృత్తిపరమైన మాన్యాలను కొందరు అమ్మేసుకున్నారు. వాటిల్లో ఇళ్లు కట్టుకున్న వారికి ముందు రిజిస్ట్రేషన్లు చేశారు. ఇప్పుడు మధ్యలో ఆపేశారు. ఇలాంటివి అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఇప్పుడు పెద్ద సవాలుగా మారిన అంశం 22ఏ వ్యవహారమే. దీనిపైనే తర్జనభర్జన సాగుతోంది. ఇక కొత్తగా చేపట్టిన భూముల రీ సర్వే వల్ల అనేక చిక్కులు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలోనే సర్వే మొదలైంది. పొలాలను ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మాదక ద్రవ్యాల నియంత్రణకు చిత్తశుద్ధితో పనిచేయాలి..

కలెక్టర్ వినోద్‌కుమార్ 8లో

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

ఎస్పీ ఉమామహేశ్వర్ 8లో

విజయం వైసిపిదే..

- మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 'చిర్లంచెర్ల'



ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో అధికార కూటమి నేతల ఎత్తులు చిత్తయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని.. ప్రలోభాలతో పాగా వేశారు. అదే పాచిక మార్కాపురంలో మాత్రం పారలేదు. 'చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ' మరో మారు మున్సిపల్ ఛైర్మన్‌గా శుక్రవారం నాడు బాధ్యతలను చేపట్టారు.

మార్కాపురం మున్సిపాలిటీలో వైసిపి బలంగా ఉంది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైసిపి ఆధీనంలోని మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్ పదవిపై టిడిపి నేతలు కన్నేశారు. వైసిపిలోని 12 మంది కౌన్సిలర్లను టిడిపిలో చేర్చుకున్నారు. మరో ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు టిడిపికి బయట నుండి మద్దతుగా నిలిచారు. టిడిపికి సొంతంగా ఐదుగురు కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తంగా 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి సిద్ధపడ్డారు. జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు అందజేయగా ఈ ఏడాది జూన్ 11వ తేదీన అవిశ్వాసం పెట్టారు. అవిశ్వాస పరీక్షలో 24 మంది కౌన్సిలర్లు అవసరంగా కాగా... 19 మంది మాత్రమే ఛైర్మన్ చిర్లంచెర్లకు వ్యతిరేకంగా చేతులెత్తారు. అప్పట్లో అవిశ్వాసం నెగ్గిందని, చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ పదవీచ్యుతుడయ్యారని అధికారులు సైతం చెప్పారు. టిడిపి తరపున 26వ వార్డు కౌన్సిలర్ వక్కలగడ్డ రమ్యస్వాత్రిని మున్సిపల్ ఛైర్మన్ పదవి వరించనుందని అప్పట్లో ప్రచారం జరిగింది. సరిపడా మద్దతు ఉందని, అవిశ్వాసం కూడా నెగ్గిందని మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరపాలని టిడిపి నేతలు కోర్టుకు వెళ్లడంతో అసలు విషయం బయపడింది. అవిశ్వాసానికి అవసరమైన సంఖ్యాబలం సరిపోనందున అవిశ్వాసం వీగిపోయిందని మున్సిపల్ ఉన్నతాధికారులు నిర్ణయానికి రావడం జరిగింది. మున్సిపల్ ప్రధాన కార్యాలయం నుండి ఉన్నతాధికారి సురేష్‌కుమార్ మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ కొనసాగించాలని ఇక్కడి అధికారులకు ఉత్తర్వులు ▶ 2లో

'మహాసభలు' విజయవంతం చేయాలని

ప్రచార హోరు

- సిఐటియు జాతాలు ప్రారంభం



పామూరులో సిఐటియు ప్రచార జాతాలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలనే సంకల్పంతో జిల్లాలో సిఐటియు ప్రచార ఉద్యమం చేపట్టింది. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లాలో వేర్వేరు ప్రాంతాల నుంచి రెండు ప్రచార జాతాలు ప్రారంభమయ్యాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ జాతాలు సాగుతున్నాయి. ఒంగోలు డివిజన్, టంగుటూరులో ప్రచార జాతాను సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ జాతా సింగరాయకొండ, పొన్నలూరు, కొండేపి, చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు మీదుగా సాగి రాత్రికి నాగులుప్పలపాడుకు చేరుకుంది. శనివారం నాడు ఒంగోలు నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం కొత్తపట్నం మండలంలోని ముఖ్య ప్రాంతాల్లో ప్రచార ▶ 2లో

విజయం వైసిపిదే..

(మొదటిపేజీ తరువాయి)

గత నెల 24న జారీ చేశారు. ఆ ఉత్తర్వులు మార్కాపురం మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి గత నెల 27వ తేదీన అందినట్లు తెలిసింది.

మార్కాపురం మున్సిపల్ చైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ శుక్రవారం మరోసారి బాధ్యతలు చేపట్టారు. జూన్11వ తేదీ నుండి అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించిన తరువాత చిర్లంచెర్ల మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లోకి అడుగు పెట్టలేదు. తాజా ఉత్తర్వులతో చైర్మన్ ఛాంబర్‌లోకి అడుగు పెట్టారు. ఉత్తర్వు కాపీని మున్సిపల్ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు షేక్ భాను, ముంగమూరి శ్రీనివాసులు, మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్, చాటకొండ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చేతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ప్రక్షాళన జరిగేనా.?

(మొదటిపేజీ తరువాయి)

మ్యాపింగు చేస్తున్నారు. అయితే జాయింట్ ఎల్‌పిల వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సర్వేల్లో విస్తీర్ణాలు సరిగా రాకపోవడం, ఎక్కువ, తక్కువలు రావడం, వాటిపై యజమానుల మధ్య సమన్వయం లేకపోవడం, పంపకాల్లో పేచీలు వంటివి గ్రామాల్లో సవాలుగా మారాయి. ఇక ఆన్‌లైన్ రెవెన్యూ శాఖకు వరంగా మారింది. ఏళ్ల తరబడి రైతు సాగులో ఉన్నా ఆన్‌లైనులో లేకుంటే ఉపయోగం లేదు. హక్కులే ప్రశ్నార్ధకమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ పత్రాలున్నా ఫలితం లేదు. ఆన్‌లైన్ అనగానే ఎంత ఇస్తారనే చర్చ ముందుకు వస్తోంది. ఇక్కడే అనేక మోసాలు, నష్టాలు జరుగుతున్నాయి. మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించి రెవెన్యూ అధికారులు వేటుకు గురయ్యారు. ఇక పాసుపుస్తకాల జారీ కూడా పెద్ద ముడుపుల వ్యవహారంగా మారింది. వీటి కోసం అప్పోసప్పో తెచ్చి రైతులు రెవెన్యూ అధికారులకు ఇస్తున్నారు. ఇటీవల కనిగిరి రెవెన్యూ అధికారులపై వేటు పడటానికి కారణం పాసుపుస్తకాల్లో అవినీతి అక్రమాలే. ఇవన్నీ రెవెన్యూశాఖ పనితీరుకు సవాలుగా మారాయి. ఎన్ని చర్యలు చేపట్టినా రెవెన్యూ శాఖలో మాత్రం మార్పు రావడం లేదనే చర్చ ఉంది.

ప్రచార హోరు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు చేపట్టనున్నారు.

పామూరులో ప్రారంభమైన మరో ప్రచార జాతాను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ ప్రారంభించారు. ఈ జాతా కనిగిరి, పొదిలి, దరిశి, కురిచేడు, దొనకొండ, త్రిపురాంతకం, యర్రగొండపాలెం, పెదదోర్నాల, పెదారవీడు మీదుగా సాగి రాత్రికి మార్కాపురం చేరుకుంది. శనివారం మార్కాపురం నుంచి తిరిగి ప్రారంభమయ్యే ఈ జాతా తర్లుబాడు, కంభం, రాచర్ల, గిద్దలూరు, బి.పేట, హనుమంతునిపాడు, వెలిగండ్ల మీదుగా సిఎస్.పురం చేరుకుంది.

కార్మిక పోరాటాలకు మహాసభ వేదిక...

ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలు దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నాయని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన నూతన కార్మిక చట్టాలను తిప్పికొట్టడం, ఆంధ్రుల హక్కుగా సంక్రమించిన విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకోవడం కనీస వేతనం, ఉద్యోగ భద్రత సాధించుకోవడం ఈ మహాసభల ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు.

ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సాగించే పోరాటాలకు ఈ మహాసభలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని నాయకులు తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుంచి వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు విశాఖ మహాసభలకు తరలివచ్చి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 398/2025

ఎడమకంటి కామేశ్వరి ...వాది

వర్సస్

గుమ్ముల్ల వెంకట రంగయ్య .. ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

గుమ్ముల్ల వెంకట రంగయ్య తండ్రి రంగయ్య,
వయస్సు సుమారు 61 సం.లు, హిందూ,
రిటైర్డ్ ఉద్యోగి, హౌస్ నెం. 2-23, ముత్రాసుపల్లి
గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 29-12-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 26-12-2025

ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
నాగేళ్ల అహల్య
వాది తరుపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మద్యం మత్తులో మహిళ హల్‌చల్

- రోడ్డుపై బైటాయింపు

- నిలిచిన రాకపోకలు

- ఇక్కట్లకు గురైన ప్రయాణికులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మద్యం మత్తులో ఓ మహిళ శుక్రవారం హల్‌చల్ చేసింది. యర్రగొండపాలెం-పుల్లల చెరువు ప్రధాన రహదారిపై వెళున్న పల్లె వెలుగు ఆర్‌టిసి బస్సుకు అడ్డుగా కుర్చొంది. క్వాటర్ మందు కావాలంటూ, ఎవరైనా తెచ్చిపెట్టాలంటూ హల్‌చల్ చేసింది. దీంతో డ్రైవర్ బస్సును అక్కడే నిలుపుదల చేశారు. బస్సులోని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. రోడ్డుపై వాహనాల రాకపోకలు కూడా కొద్దిసేపు అంతరాయం కలిగాయి. పరిస్థితిని గమనించిన స్థానికులు ఆమెను



రోడ్డుపై బైటాయించిన మహిళ

బస్సు ముందు నుంచి పక్కకు తొలగించారు. మద్యం మత్తులో ఉన్న మహిళ ఎవరు, ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలు ఇంకా తెలియరాలేదు.

మహారాజశ్రీమార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 15/2025

ఇన్

ఓ.ఎస్. 29/2015

బచ్చు శ్రీనివాసులు ...డి.హెచ్.ఆర్.

వర్సెస్

శింగరి రామయ్య ...జె.డి.ఆర్.

టు,

శింగరి రామయ్య, తండ్రి: వెంకటసుబ్బయ్య
వయసు: 57 సం॥లు, హిందూ, వ్యాపారం,
నివాసం: బంగారమ్మ గుడి ఎదురుగా
తూర్పువీధి, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని. డి.హెచ్.ఆర్. బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా, కోర్టు వారు నీకు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి. నోటీసులు ఆర్డర్ జారీ చేయగా, నీకు ముట్టని కారణంగా కోర్టు వారు పేపర్ ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున నీవు తేదీ: 21-01-2026న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-01-2026

ఇ.శారద,
అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 17/2025

ఇన్

ఓ.ఎస్. 101/2014

1) శింగరి లింగయ్య (మృతి చెందినందున వారసులు)
2) శింగరి సుబ్రమణ్యం మరియు ఇతరులు ... డి.హెచ్.ఆర్స్.

వర్సెస్

శింగరి రామయ్య ...జె.డి.ఆర్.

టు,

శింగరి రామయ్య, తండ్రి: వెంకటసుబ్బయ్య,
వయసు: 57 సం॥లు, హిందూ, వ్యాపారం,
నివాసం: బంగారమ్మ గుడి ఎదురుగా,
తూర్పువీధి, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డి.హెచ్.ఆర్. బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా, కోర్టు వారు నీకు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి. నోటీసులు ఆర్డర్ చేయగా, నీకు ముట్టని కారణంగా కోర్టు వారు పేపర్ ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున నీవు తేదీ: 21-01-2026న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా లేదా మీ తరపు వకీలు ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-01-2026

ఇ.శారద,
అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 16/2025

ఇన్

ఓ.ఎస్. 102/2014

ముచ్చర్ల వెంకటచెన్నయ్య ...డి.హెచ్.ఆర్

వర్సెస్

శింగరి రామయ్య ...జె.డి.ఆర్.

టు,

శింగరి రామయ్య, తండ్రి: వెంకటసుబ్బయ్య,
వయసు: 57 సం॥లు, హిందూ, వ్యాపారం,
నివాసం: బంగారమ్మ గుడి ఎదురుగా,
తూర్పువీధి, మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డి.హెచ్.ఆర్. బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా, కోర్టు వారు నీకు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి. నోటీసులు ఆర్డర్ చేయగా, నీకు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున తేదీ: 21-01-2026న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా లేదా నీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-01-2026

ఇ.శాద,
అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎలీషా

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

క్రిస్మస్ పండుగ సందర్భంగా కొండపి మండలం పెరిదేపి గ్రామానికి జడ ఎలీషా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు దుస్తులు అందజేశారు. అనంతరం భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఐజెక్, న్యాయవాది అంగలకుర్తి కోటేశ్వర రావు, గ్రామపెద్దలు అంగలకుర్తి చిన బ్రహ్మయ్య , మల్లెల పెద్ద పేతురు , మల్లెల చిన పేతురు,అంగలకుర్తి జాంబులు, అంగలకుర్తి జేమ్స్, వృద్ధులు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 262/2023

ఓదెల వెంకటేశ్వర్లు ...వాది

వర్సస్

దగ్గుపాటి ఆంజనేయులు మరియొకరు..ప్రతివాదులు

To,

ప్రతివాదుల చిరునామా

D1) దగ్గుపాటి ఆంజనేయులు తండ్రి వెంకటయ్య,
వయస్సు 55 సం.లు, హిందూ, రిటైర్డ్ ఉద్యోగి,
D2) దగ్గుపాటి శ్రీనివాసులు తండ్రి ఆంజనేయులు,
వయస్సు 38 సం.లు, హిందూ, మున్సిపల్ ఉద్యోగి,
ఒంగోలు మున్సిపాలిటీ,
పై ప్రతివాదుల చిరునామా గిద్దలూరు గ్రామం,
ప్రస్తుతం: ఒంగోలు టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 09-01-2026న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 25-12-2025

ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 131/2025

బత్తుల రామకృష్ణ ...వాది

Vs

పల్లపు శ్రీనివాసరావు ...ప్రతివాది

To,

పల్లపు శ్రీనివాసరావు, S/o. చిన్న అంకమ్మ,
R/o. ఇడుపులపాడు గ్రామం, ఇంకొల్లు మండలం,
బాపట్ల జిల్లా.

పై కోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం మీ పై దావా దాఖలు చేయగా సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది. 20.01.2026కు వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్ట్ వారి యెడల వాయిదా తేది 20.01.2026న ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియచేయుటమైనది.

వాయిదా తేది: 20.01.2026

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

పర్చూరు.
తేది: 26.12.2025

ఇట్లు
పోతిని సురేంద్ర,
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి,
వాది తరపు అడ్వొకేట్స్.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO 31/2025

IN

O.S.NO 10/2020

యడవల్లి నాగ రత్నమ్మ ...డి.హెచ్.ఆర్

వర్సస్

దప్పిలి రామ చంద్రరెడ్డి చనిపోతే అతని వారసులు దప్పిలి లక్ష్మీదేవి వగైరాలు ...జె.డి.ఆర్స్

To,

3వ జె.డి.ఆర్ చిరునామా:

దప్పిలి శ్రావణి తండ్రి లేట్ రామచంద్రారెడ్డి,
విద్యార్థిని,వయస్సు సుమారు 20 సం.లు,
హిందూ, నల్లబండ బజార్, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలోని డిక్రీహొల్డర్ నీ పై అమలు అర్జీని దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 02-01-2026వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి. యన్. శేషశయనా రెడ్డి.
శ్రీ యం. రంగారెడ్డి.
డి.హెచ్.ఆర్ తరుపు అద్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 650/2024

మోడీగారి పెద్ద ఓబయ్య ...వాది

వర్సస్

సూరేపల్లి క్రిష్ణ వగైరాలు ...ప్రతివాది

To

5వ ప్రతివాది చిరునామా

సూరేపల్లి జనార్దన్ తండ్రి పోలయ్య,
హిందూ, వ్యవసాయం, వయస్సు
సుమారు 38సం.లు, ఆదిమూర్తి పల్లి గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-12-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి. యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అద్వకేట్స్, గిద్దలూరు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎఒ నీరజ

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎవరైనా యూరియా అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని స్థానిక ఎఒ కె. నీరజ తెలిపారు. మండల పరిధిలోని ఎరువుల దుకానాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో యూరియా లభ్యత, నిల్వల పరిమాణం, గరిష్ట విక్రయ ధర తదితర వివరాలు రైతులకు స్పష్టంగా తెలియజేసే విధంగా బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యూరియా బస్తా ధర రూ.266.50 పైసలకు విక్రయించాలన్నారు. యూరియాను అధిక ధరలకు విక్రయించినా, రైతులను తప్పుదోవ పట్టించినా, లేదా కత్రిమ కొరత సష్టించినా సంబంధిత ఎరువుల డీలర్లపై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

రమణమ్మకు మంత్రి స్వామి నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం ముప్పవరం గ్రామానికి చెందిన కొల్లూరి రమణమ్మ దశదిన కర్మ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొని రమణమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు వసంతరావు, బత్తుల నారాయణస్వామి, రామూర్తి నాయుడు, కూనంనేని రమేష్, బూదవాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌జెడి హరికృష్ణ

మున్సిపల్ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ లావాదేవీలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలపై ఆరాతీ శారు. పారిశుధ్యాన్ని మెరుపరచ ుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న పట్టణాభివద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో తీసుకుంటున్న చర్యల గురించి మున్సిపల్ కమిషనర్ రమణబాబు రీజనల్ డైరెక్టర్ హరికష్ణ వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం : మంత్రి



మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేట్టినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెం తన క్యాంపు కార్యాల యంలో జిల్లా వైద్యశాఖ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్‌లో తాగునీటి సరఫరా, విద్యుత్ మరమ్మతు పనుల గురించి మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కొండపి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ యూనిట్, ఐసి బ్లాక్, ప్రధాన గేట్ నిర్మాణ పనులపై మంత్రి చర్చించారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. శింగరాయకొండ లో నిర్మించనున్న ఆయుష్ భవనాలకు మంత్రి స్థలాన్ని ఎంపిక చేశారు. నిర్మాణ పనుల ను వెంటనే ప్రారంభించి త్వరగా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి - గిద్దలూరు



నివాళులర్పిస్తున్న నాయకులు

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని గిద్దలూరు బలిజ సేవా సంఘ నాయకులు తెలిపారు. వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా బలిజ సేవా సంఘ భవనం వద్ద వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘ సభ్యులు ముద్దర్ల శ్రీను, దుత్తా బాలీశ్వరయ్య, గోనుగుంట్ల నరసింహ రావు, బొల్లు వాసు, గుర్రాల మల్లిఖార్జున, అనప వెంకటేశ్వర్లు, యగటీల పాండు, ఉలాపు బాల చెన్నయ్య పాల్గొన్నారు.

దర్శి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే, కాపు నాయకులు వంగవీటి మోహన్‌రంగా 37 వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పూలమాలలు లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా సేవలను పలువురు కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కర్ణ శ్రీను, టిడిపి పట్టణ అధ్యక్షుడు పుల్లలచెరువు సత్యనారాయణ, తిరుపతి రావు, ఎర్రయ్య, నారాయణ పాల్గొన్నారు.

పొన్నలూరు : పొన్నలూరులో జేఏసీ నియోజకవర్గ నాయకుడు తాటి యల్లమంద ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి నిర్వహించారు. తొలుత రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యల్లమంద మాట్లాడుతూ పేదలు బడుగు వర్గాల కోసం రంగా చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



మాట్లాడుతున్న ఎస్ఐ చౌడయ్య

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈనెల 31న చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చౌడయ్య హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. న్యూ ఇయర్ సందర్భంగా డీజే సౌండ్ పేరుతో డ్యాన్సులు, పేకాట, కోడిపందాలు, ట్రిపుల్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

పార్టీ కోసం పనిచేస్తే సముచిత స్థానం

టిడిపి ఒంగోలు పార్లమెంట్ సెక్రటరీ లక్ష్మీదేవి

ప్రజాశక్తి - గిద్దలూరు



వేములపాటి లక్ష్మీదేవి

టిడిపి కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని 13వ వార్డు టిడిపి బీసీ నాయకురాలు వేములపాటి లక్ష్మీదేవి తెలిపారు. ఎన్నికల సమయం తమ వార్డులో తాను, తన భర్త వేములపాటి చంటి పడ్డ కష్టాన్ని గుర్తించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తమకు సముచిత స్థానం కలిపించినట్లు తెలిపారు. ఇప్పటికే తనను శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థాన సభ్యురాలిగా నియమించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చేసిన కషి మరువలేనిదని తెలిపారు. అందిరినీ కలుపుకొని పోయి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ సెక్రటరీగా తను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. తన నియమకానికి కృషి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి వేములపాటి లక్ష్మీదేవి, వేములపాటి చంటి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.



దొంగలు పగులగొట్టిన ఎటిఎం ఇదే

పొదిలిలో దొంగల హల్‌చల్

ఎటిఎం పగులగొట్టి చోరీకి యత్నం

ప్రజాశక్తి- పొదిలి

పొదిలి పట్టణంలో దొంగలు శుక్రవారం తెల్లవారుజామున హల్ చల్ చేశారు. తొలుత వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సమీపంలో ప్రధాన రహదారిలోని ఎస్‌బిఐ ఏటీఎంను పగలగొట్టే ప్రయత్నం చేశారు. ఎంతకీ నగదు ఉన్న బాక్స్ ఓపెన్ కాకపోవడంతో అక్కడినుంచి ఉడాయించారు. అనంతరం అమ్మవారి శాల వీధిలో రెండు చోట్ల చోరీకి యత్నించారు.ఓ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తాళాలు పగలగొట్టారు. ఓ దుకాణం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే వారికి విలువైన వస్తువులు, నగదు దొరకలేదు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిఐ రాజేష్ కుమార్ తెలిపారు.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి

ఆగి ఉన్న ఆటోను ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కె.ఉప్పలపాడు హైస్కూల్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. పెరిదేపి గ్రామానికి కొందరు ట్రాక్టర్ పై సముద్రం స్నానానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి వెన్నూరు కాలనీకి చెందిన జక్రయ్య ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలోఉన్న జక్రయ్య, కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. జక్రయ్యను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు.

మర్రిపాలెంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి -పెద్దదోర్నాల : మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ డి. జవహర్ లాల్ నాయక్ మట్టి నమూనా సేకరణ విధానాన్ని, రైతుల పొలాల్లో మట్టి తీసే విధానం, ల్యాబ్ పంపించే విధానం, గురించి రైతులకు వివరించారు. విత్తన శుద్ధి ,సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువుల ప్రయోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవశాఖ సిబ్బంది పరిపూర్ణ, ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదనపు లోడు

క్రమబద్ధీకరణకు గడువు పెంపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం :గృహ విద్యుత్ విని యోగంలో పరిమితికి మించి ఉపయోగిస్తున్న అదనపు లోడును క్రమబద్ధీకరించు కునేందుకు ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు పెంచిందని యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి విద్యుత్ ఎఇ కిశోర్ తెలిపారు. పరిమితికి మించి విద్యుత్ లోడు వినియోగించడం వల్ల ఎదురయ్యే సాంకేతిక సమస్యలను నివారించాలనే ఉద్దేశంతో అదనపు లోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక మంది వినియోగదారులు 50 శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకున్నట్లు తెలిపారు. అదనపు లోడు వినియోగం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లపై భారం పెరిగి తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. ఈ సమస్యలను అధిగమించి నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు వినియోగదారులు సహకరించాలని కోరారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పీసీపల్లి

ప్రజా సమస్యల్ని వెలికితీయడంలో 'ప్రజాశక్తి దినపత్రిక' అగ్రభాగాన ఉంటుందని స్థానిక ఎంపిడిఒ జివి కృష్ణరావు అన్నారు. నిజాలు నిర్భయంగా వ్రాసేపత్రికలకు సమాజంలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎస్ఐ జి కోటయ్య అన్నారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రజాశక్తి దోహదపడుతుందని ఎంఈఓ ఆర్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో 2026 'ప్రజాశక్తి దినపత్రిక' క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు జి సంజీవ్, ఎఒఎస్ రంగకృష్ణ, డిప్యూటీ తహశీల్దారు కె ధర్మతేజ, డిప్యూటీ ఎంపిడిఒ ఎం కృష్ణారావు, ఎపిఎం జి సత్యానందం, ఎపిఎం కొండయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమతి, ఫీల్డ్ అసిస్టెంట్లు నాయకులు మూలే సత్యంరెడ్డి, మాదాసు బ్రహ్మయ్య, విజయ్, విఆర్ఒ యూనియన్ నాయకులు ఐ పిచ్చిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, కంచర్ల వెంగయ్య, పులి ప్రతాపరెడ్డి, వైసీపీ నాయకులు శీలం సుదర్శన్, లింగాలదిన్నె లక్ష్మి నరసింహారెడ్డి, నలగంగుల శ్రీనివాసులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్

భవిత స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రాంగణంలో రూ.29 లక్షలతో నిర్మిస్తున్న భవిత పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి సత్యప్రసాద్ సోదరుడు టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు కోసం నడుస్తున్న భవిత స్కూల్ ఇరుకుగా ఉండటంతో దివ్యాంగ చిన్నారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి సంబంధిత అధికారులు తీసుకు వెళ్లారు. స్పందించిన మంత్రి అంచనాలు తయారు చేయించి నిధులు మంజూరు చేయించారు. కార్యక్రమంలో భవిత స్కూల్ ప్రిన్సిపాల్ అనూరాధ, టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిసిపల్లి ఎంపిడిఒ కృష్ణారావు

పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం

ప్రజాశక్తి - పీసీపల్లి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచటం వలన అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు నివారించవచ్చని ఎంపిడిఒ జివి కృష్ణరావు అన్నారు. మండలంలోని పెద ఇర్లపాడు, తలకొండపాడు గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులు, చెత్త సేకరించే విధానాన్ని పరిశీలించారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరుగా ఉంచి పారిశుధ్య కార్మికుల రిక్షాలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వేయాలని అన్నారు. వీధుల్లో చెత్తా చెదారులు వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇండ్ల వద్ద, ఇంటి పరిసరాల్లో అపరిశుభ్రంగా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ప్రజా ఉద్యమ నేతలపై పీడీ యాక్టు దుర్మార్గం

- పేదల పక్షాన మాట్లాడటం నేరమా.?
- ఇంత దుర్మార్గమైన పాలన ఎక్కడా లేదు
- అప్పలరాజుపై పీడీ యాక్టు వెంటనే రద్దు చేయాలి
- అఖిలపక్ష సమావేశంలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

నిరంతరం పేదల కోసం పోరాడే రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై పీడీ యాక్టు అమలు చేయటం అన్యాయమని, వెంటనే ఆ యాక్టును రద్దు చేసి అప్పలరాజును బేషరతుగా విడుదల చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పాయకారావు పేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం రాజయ్య పేటలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రైతుల దగ్గర అక్రమంగా భూములు తీసుకోవటాన్ని రైతు సంఘం నాయకత్వంలో అప్పలరాజు అక్కడ రైతులతో కలిసి పోరాడుతున్నారని అన్నారు. ఇది జీర్ణించుకోలేని ప్రభుత్వం ఆయనపై పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేసి విశాఖపట్నం జైలులో పెట్టారని అన్నారు. ఆ గ్రామానికి దగ్గరలో అంతకు ముందే హెటోర్ కంపెనీ పెట్టారని, ఆ కంపెనీ వల్ల అక్కడి భూమి, భూగర్భ జలాలు, గాలీ, విష పూరితం అయ్యిందని అన్నారు. ఫలితంగా అక్కడి ప్రజలు క్యాన్సర్, పక్షవాతం, గుండెపోటులు, వంటి వ్యాధులతో అల్లాడి పోతున్నారని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు, ప్రజలు బల్క్ డ్రగ్ పార్కు వద్దని పోరాటం చేస్తున్నారని, ఆ పోరాటంలో ప్రజలకు అండగా రైతు సంఘం నాయకత్వంలో అప్పలరాజు నిలిచాడని చెప్పారు.



మాట్లాడుతున్న సిపిఎం నేత నాగబోయిన రంగారావు

ఎన్నికల్లో ఫ్యాక్టరీ పెట్టమని ప్రజలను నమ్మించి ఇప్పుడు ఫ్యాక్టరీ పెడుతూ అధికార కూటమి నేతలు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. మానవ అవయవాలు, మారకద్ర వ్యాలు అమ్మేవారు, గూండాలు, రౌడీలపై పెట్టే పీడీ యాక్ట్ ప్రజల కోసం పనిచేసే నేతలపై పెట్టడం అన్యాయమని అన్నారు. విశాఖపట్నంలో ఎకరా 99 పైసలకు కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ పాలకపక్షం, వివక్షతో ప్రజానాయకులపై కేసులు పెట్టి నిర్బంధించడం అన్యాయమని అన్నారు. కౌలు రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల కోసం రైతుల భూములు కొల్లగొడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన పి ఆదుంసాహెబ్, బాచిన శేషగిరి, రావూరి వెంకటేశ్వర్లు, బాచిన ఆంజనేయులు, అవల హనుమంత రావు, పాలపర్తి రవి, కీర్తిపాటి రామారావు, నూతలపాటి సుబ్బారావు, కొనతం భాస్కరరావు, సుధాకర్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కొల్లూరు

విశాఖపట్టణంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగ నున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చొప్పర శ్రీనివాసరావు, బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2వేల మంది ప్రతినిధులు, 10 దేశాల నుండి కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. జనవరి 4న లక్షలాది మంది కార్మికులతో బహిరంగ సభ జరుగనుందని తెలిపారు. డిసెంబరు 27 నుండి జనవరి 2వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్సవాల్లో ప్రముఖ సినీ నటులు ప్రకాష్‌రాజ్, సుద్దాల అశోక్, తేజ, సింగర్ మంగ్లీ హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలకు మండలంలోని కార్మికులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, చెంచారావు, జ్యోతి, సుబ్బమ్మ పాల్గొన్నారు.



సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి సిఐటి నాయకులు

రీ సర్వేకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామాల్లో భూములు సర్వే చేసేటప్పుడు భూముల కు సంబంధించిన యజమానులు అందుబాటులో ఉండాలని తహశీల్దారు పి బ్రహ్మయ్య తెలిపారు. భూ ముల రీ సర్వేపై స్థానిక పంచాయతి కార్యాలయం లో రెవిన్యూ, దేవాదాయ శాఖల సిబ్బందితో సమా వేశం శుక్రవారం నిర్వహించారు. ఇనగల్లు, ఉప్పుటూ రు, పర్చూరు గ్రామాల్లో రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సర్వే నిర్వహించేటప్పుడు యజమానులు సహకరించాలని కోరారు. నేషనల్ హైవే నిర్మిస్తున్న ప్పుడు రైతుల భూములు రోడ్డు కోసం తీసుకున్నారని పర్చూరు, ఉప్పుటూరు, బోడవాడ రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. వ్యవసాయ భూములు సర్వే చేసేటప్పుడు ప్రస్తుతం పంటలు సాగులో ఉన్నాయని, పంటలైన తర్వాత రీ సర్వే చేస్తే బాగుం టుందని మాజీ జెడ్పిటిసి కొల్లా సుభాష్ బాబు అధికా రుల దృష్టికి తీసుకువచ్చారు. భూముల రీ సర్వేపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రెవెన్యూ, పంచాయ తీ సిబ్బందితో ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఈ సర్వే డిటి అరుణ, సర్వేయర్ సురేష్, కార్యదర్శి మస్తానరావు, ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపిడిఒ ఎం శ్రీనివా సరావు, నూతలపాడు పిఎసిఎస్ డైరెక్టర్ విన్నకోట సతీష్, ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ శంషుద్దీన్, కె అప్పారావు, ఎల్ శివ పాల్గొన్నారు.



రీ సర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పార్టీలో కష్టపడ్డవాళ్లకు సముచిత స్థానం

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం సమచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నందన వన పంచాయతీలో తెలుగుదేశం సీనియర్ నాయకులు చీకటి వెంకటసుబ్బయ్యకు తెలుగుదేశం జిల్లా ఉపాధ్య క్షులుగా నియమితులైన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్ష పదవి రావ డానికి సహకరించిన ఎమ్మెల్యేకు చీకటి వెంకటసుబ్బ య్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



వెంకటసుబ్బయ్యను సత్కరిస్తున్న దృశ్యం



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు నాయకులు

రీ సర్వే సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

రైతు సంఘం జిల్లా నాయకుల వినతి మేరకు రెవెన్యూ, వ్యవసాయ సమస్యలపై జనవరి 2వ వారం అధికారులు, రైతు సంఘం ప్రతినిధులతో సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగునున్నట్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామ కోటేశ్వరరావు విలేకరులకు తెలిపారు. మొదటి విడత వైసిపి ప్రభుత్వం హయాంలో భూ సర్వే చేసిన గ్రామాలకు భూముల రీ సర్వేకు మరల ప్రాధాన్యత ఇచ్చి అందుకు అవ సరమైన అదనపు సిబ్బంది కేటాయించి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వి వినయ్‌కుమార్‌ను రైతు సంఘం ప్రతినిధులు కోరినట్లు తెలిపారు. శుక్లవారం ప్రత్యేకంగా నిర్వహించే రెవెన్యూ సమస్యల ప్రజా పరిష్కార వేదికకు వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను కలసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కాలంలో చేసిన భూముల రీ సర్వే అంతా తప్పులతో కూడి ఉన్నదని తెలిపారు. సమస్యలు పరిష్కరించాల్సిన సిబ్బంది కొత్త సమస్యలు సృష్టించారని అన్నారు. దాని మూలంగా రైతులు తీవ్రమైన వయప్రాయ సలు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో సచివాలయం చుట్టూ తిరుగుతున్న సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. అందువల్ల పంట రుణాలు పొందేందుకు ఆటంకాలు ఏర్పడ్డాయని తెలిపారు. వాస్తవం గా క్షేత్రస్థాయిలో రైతులు ఎవరి భూమిలో వారే ఉన్నారని, రెవిన్యూ సిబ్బంది చేయవలసింది, సర్వేనెంబర్లో ఉన్న రైతు భూములను ఎవరికి వారివి విడగొట్టి వారికి హక్కు కల్పించాలని అన్నారు. అందుకు భిన్నంగా ఇంకా ఎక్కువ జాయింట్ ఎల్పీలు సృష్టించటం ఒకరి భూమిని ఇంకొకరి పేరుతో రికార్డు చేయటం, ఉండవలసిన భూమికన్నా తక్కువ లేక ఎక్కువ నమోదు చేశారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రంతోపాటు రైతు సంఘం ప్రతినిధులు తెలిపిన సమస్యలు విన్న కలెక్టర్ వి వినోద్‌కుమార్ స్పందించి జనవరి 2వ వారం రైతు సంఘం నాయకులు అధికారులతో కలిపి సమావేశం నిర్వహిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య, నాగేశ్వరరావు, నాగబొయిన సాంబశివరావు ఉన్నారు.

సృజన సాహిత్య సమావేశం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని శ్రీ కాళీక సమేత కమటేశ్వరస్వామి ఆలయం నందు సృజన సాహిత్య సమావేశం శనివారం జరుగుతుందని అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్ తెలిపారు. అనంతరం మన్నం త్రిమూర్తులు, షేక్ మస్తాన్‌కు ఆత్మీయ సన్మానం జరుగుతుందని తెలిపారు.



రైతులు అల్పాహారం పంపిణీ చేస్తున్న నాయకులు

రైతులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య మాట్లాడుతూ యార్డుకు ప్రతి శుక్రవారం వచ్చే రైతులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ సర్పంచి దప్పిలి విజయభాస్కర్ రెడ్డి, కంభం మార్కెట్ యార్డు చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికె యోగానంద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేశావలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, తహశీల్దారు ఆంజనేయ రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



విద్యార్థులకు పేస్టులు అందజేస్తున్న దాత

చిన్నారులకు సబ్బులు పంపిణీ

ప్రజాశక్తి -పెద్దదోర్నాల

పిపిటి క్రీస్తు సైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మరియు సామాజిక కార్యకర్త బుట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పనుకుమడుగు చెంచు గిరిజన గూడెం లోని గిరిజన చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత కోసం టూత్ పేస్ట్ , బ్రష్, సోప్స్ , కోకోనట్ ఆయిల్ , షాంపులు, బిస్కెట్స్, అరటి పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులకు పరిశుభ్రత గురించి మరియు రోగాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గోన బొజ్జయ్య, గూడూరి దినకర్, గోన మణికుమార్, గూడెం పెద్దలు దాసరి కోటయ్య ,దాసరి గురవయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

భూముల రీ సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రైతులందరూ రీ సర్వే సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో రీ సర్వేపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ దోర్నాల , యడవలి, రెవెన్యూ పరిధిలో జనవరి 2 నుంచి రీ సర్వే ప్రారంభమవుతుందన్నారు. రైతులందరూ సర్వే అధికారులకు సహకరించాలన్నారు. రైతులు సమస్యలు ఉంటే సర్వే అధికారులకు వివరించాలని పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసూనాదేవి, మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి శివ కోటేశ్వరరావు, టిడిపి మండల కన్వీనర్ షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, గండి వీరారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, జంగిలి పిచ్చయ్య, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. . ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద మత్స్యకారులకు తూర్పునాయుడుపాలెం లోని మంత్రి గృహంలో శుక్రవారం వలలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే మత్స్యకారులకు బోట్లు, ఇంజన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పింఛను అందిస్తున్నామన్నారు.. సీఫీడ్ ద్వారా మత్స్యకారుల ఆదాయం పొందాలన్నారు. 40 శాతం రాయితీపై త్వరలో మత్స్యకారులకు ఆటోలు అందచేస్తామని తెలిపారు.



మత్స్యకారులకు వలలు అందజేస్తున్న మంత్రి స్వామి

అనంతరం ఏడుగురు మత్స్యకారులకు ఒక్కొక్క యూనిట్ రూ.2.43 లక్షల విలువైన వలలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ సిహెచ్.శ్రీనివాసరావు, ఎస్‌డిఎస్ శ్రీనివాసరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవికుమార్,మత్స్యకారులు పాల్గొన్నారు.

వాహనచోదకులు హెల్మెట్ ధరించాలి : సిఐ

ప్రజాశక్తి-దర్శి

ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సిఐ వై.రామారావు తెలిపారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో సిఐ వై.రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ గౌస్‌బాష వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రాణాలకు ముప్పుగా మారుతుందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల కూడా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రస్తుతం మంచు (పొగమంచు) కాలం కొనసాగుతున్నందున ఉదయం వేళల్లో రహదారులు



వాహన చోదకులతో మాట్లాడుతున్న సిఐ రామారావు

స్పష్టంగా కనిపించక ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండి నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోదర్శి ఎస్ఐ ఎం.మురళి, ట్రాఫిక్ ఎస్ఐ గౌస్‌బాష, ఎఎస్ఐ పవన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి స్వామిని కలిసిన ఎస్తేరమ్మ

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శిగా శింగరాయకొండ మండలం సోమరాజుపల్లికి చెందిన మాజీ జడ్‌పిటిసి పొనుగోటి ఎస్తేరమ్మ నియ మితులయ్యారు. అందులో భాగంగా ఆమె మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూలమాలలు, శాలువాతో



మంత్రి స్వామితో ఎస్తేరమ్మ , టిడిపి నాయకులు

సత్కరించారు. తన నియమాకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి ఎస్తేరమ్మ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమరాజుపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు శీలం చంటి, నర్రా రాంబాబు, కోటా శ్రీహరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కూనపురెడ్డి సుబ్బారావు, సుదర్శి ప్రసాదరావు, పొనుగోటి కొండయ్య, పొనుగోటి చెంచమ్మ, పొనుగోటి సుబ్బారావు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యను చేరువ చేసిన 'థెరిసమ్మ'

మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను చేరవ చేయడంలో కీర్తిశేషులు చెరుకూరి థెరిసమ్మ పాత్ర కీలకమని వైసిపి పిఎసి కమిటీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. థెరిసమ్మ మూడవ వర్ధంతి స్థానిక శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా థెరిసమ్మ ఘాట్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ సురేష్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ థెరిసమ్మ కుమారుడిగా జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మార్కాపురం జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో మొట్ట మొదటి ప్రధానోపాధ్యాయురాలిగా థెరిసమ్మ బాధ్యతలు చేపట్టిందన్నారు. ఉన్నత విద్యను వెనుకబాటులోని మార్కాపురానికి చేరువ చేయాలని



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సురేష్

తపన పడుతుండేదన్నారు. ఆ క్రమంలో జార్జి విద్యా సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాశిం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య, పాస్టర్ ఆండ్రూస్ తదితరులు పాల్గొన్నారు.



మొహమ్మద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

వైసిపి కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న వైసిపి కార్యకర్త మొహమ్మద్‌ను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం పరామర్శించారు. మొహమ్మద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు పార్టీకి వెన్నెముక లాంటివారని తెలిపారు. కార్యకర్తలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా పార్టీ నాయకత్వం అండగా ఉంటుంది. మొహమ్మద్ త్వరగా కోలుకుని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య సహాయం అందించేందుకు పార్టీ పరంగా అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, నాయకులు హరిబాబు నాయక్, కొప్పర్తి ఓబులరెడ్డి, జబివుల్లా, రాములు నాయక్ పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ మండల మహాసభ

ప్రజాశక్తి -కురిచేడు

యుటిఎఫ్ మండల మహాసభ శనివారం సాయంత్రం ఎంపిపి స్కూల్ మెయిన్‌లో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సభకు అతిథులుగా యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం. శ్రీనివాసరావు, రాచమల్లు శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



దుస్తులు అదజేస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు

ఏకరూప దుస్తులు అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని హోంగార్డులు, ట్రాఫిక్‌లో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి విధి నిర్వహణకు అవసరమైన ఏకరూప దుస్తులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి అన్నా రాము, కోశాధికారి తడికమళ్ల శ్రీనివాసరావు, ప్రతినిధులు పాలెం చెంచయ్య, అనుములు ఆంజనేయులు, డాక్టర్ మహబూబ్‌బాష, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కంచెర్ల చెన్నకృష్ణ భాగ్యలక్ష్మి, తన్నీరు వెంకటరమణ పాల్గొన్నారు.

టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా 'పరువ'

ప్రజాశక్తి పెద్ద దోర్నాల



మల్లికార్జునరెడ్డి

టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఏరువ మల్లికార్జున రెడ్డి నియమితు లయ్యారు. తన నియమాకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ , టిడిపి జిల్లా అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి మల్లికార్జున రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పథకాలు ప్రజలకు చేర్చడంలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం తగదని, అధికారులు బాధ్యతగా పనిచేసి సకాలంలో ప్రజలకు పథకాలు అందించాలని ఎంపిపి మూఢమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. తమ పంచాయతీల్లోని రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా మిగిలాయని అన్నారు. ఎరువులు పురుగు మందుల కోసం సిఎస్‌పురం రావాల్సి రావడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని బోయమడుగుల, డిజిపేట ఎంపిటిసిలు బైరెడ్డి తిరుపతిరెడ్డి, మితికేల ప్రభావతి, సర్పంచ్ బొట్ల చిరంజీవి సభ దృష్టికి తీసుకువచ్చారు. వైద్యశాల్లో ఒక్క బెడ్ కూడా సరిగా లేదని,



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వెంకటేశ్వర్లు

వాష్ రూములు సరిగా లేవని, వైద్యం సక్రమంగా అందడం లేదని సింగిల్ విండో అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, అరివేముల, సిఎస్‌పురం ఎంపిటిసిలు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ అన్నారు. సర్వంచుల తీర్మానం లేకుండానే ఉపాధి హామీ పథకంలో గోకులం షెడ్లు నిర్మించడంపై కోయిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి ఎపిఎం సుబ్బారావును ప్రశ్నించారు. ఈ విషయంపై సర్పంచ్లకు ఎపిఒ సుబ్బారావుకు మధ్య కొద్దిపాటి వాదోప వాదం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిడిపిఒ ఆశాబేగం కోరగా సర్వీస్ వైర్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ కనెక్షన్ ఇస్తామని విద్యుత్ శాఖ ఎఈ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు ఆర్ వాసుదేవరావు, ఎంపిడిఒ వి ప్రతాపరెడ్డి, వైఎస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒలు బ్రహ్మానందరెడ్డి, రమణయ్య, సిడిపిఒ ఆశా బేగం, ఎంఈఒ జె ప్రసాదరావు, డాక్టర్ హేమద్యుతి, ఎపిఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


డివైడర్ల ఏర్పాటును పరిశీలిస్తున్న కమిషనర్

విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో రోడ్ల విస్తరణలో తొలగించిన ప్రముఖుల విగ్రహాలు తిరిగి ఏర్పాటు చేసే ప్రక్రియను కమిషనర్ జి రఘునాథరెడ్డి శుక్రవారం తెలిపారు. ఇటీవల పూర్వ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ విగ్రహాలు తిరిగి యథాతథంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీంతో శాసన సభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు గతంలో డివైడర్లపై నుండి తొలగించిన ఎన్టీఆర్, కోన ప్రభాకరరావు, గుర్రం జాషువా, పొట్టి శ్రీరాములు విగ్రహాలు తిరిగి యథా స్థానంలో ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు. నెలాఖరులోగా అన్ని విగ్రహాలు యథా స్థానాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

పంచాయతీ విభజనకు తీర్మానం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని అల్లపర్రులో గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. సభలో ఎంపిడిఒ బొర్రా శ్రీనివాసరావు మాట్లాడారు. అల్లపర్రు గ్రామాన్ని రెండు పంచాయతీలుగా విభజించే అంశంపై విస్తృతంగా చర్చించారు. అల్లపర్రు, కట్టవ రెండు పంచాయతీలుగా విభజించేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అల్లపర్రు పంచాయతీకి 1216 జనాభా, కట్టవ పంచాయతీకి 1109 జనాభాను కేటాయించాలని నిర్ణయించారు. రెవెన్యూ పరంగా భూ విభజన కూడా ఖరారు చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం కట్టవ పంచాయతీకి 967 ఎకరాలు, అల్లపర్రు పంచాయతీకి 1200 ఎకరాల విస్తీర్ణాన్ని కేటాయించినట్లు నిర్ణయించారు. గ్రామ పంచాయతీల విభజన ద్వారా పరిపాలన మరింత సమర్థవంతంగా జరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి - యద్దనపూడి

జాతీయ ఉపాధి హామీ పథకంలో 2024 ఏప్రిల్ నుండి 25 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ 14 పంచాయతీల్లో పూర్తయిందని, మండల ప్రజా వేదిక ఎండిఒ కార్యాలయం వద్ద ఈనెల 27 జరుగుతుందని ఎంపిడిఒ జావేద్ తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో సమయానికి హాజరు అవ్వాలని కోరారు.

31న పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఈనెల 31న మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయం సిబ్బందితో ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ కె నరసింహారావు తెలిపారు.

రాయితీతో విద్యుత్ అధికలోడు క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - బాపట్ల

గృహ విద్యుత్తుకు అదనపు లోడు ఈనెల 31 వరకు 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరించుకోవాలని విద్యుత్ ఆపరేషన్ డిఇ టి శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల, కర్లపాలెం విద్యుత్ వినియోగదారులు అదనపు లోడుకుచెల్లించే వాళ్ళు ఒక కిలోవాట్కు రూ.1200 చొప్పున చెల్లించి పెంచుకోవచ్చని తెలిపారు. అనుమతికి మించి విద్యుత్తు వినియోగిస్తే శిక్షార్హులౌతారని తెలిపారు. విద్యుత్తు వినియోగ అవసరాన్ని బట్టి లోడు అనుమతి పొందాలని సూచించారు. మరింత సమాచారం కోసం స్థానిక విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.


డిఇ శ్రీనివాసరావు

ఘనంగా వీర్ బాలదివస్ ఉత్సవం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక జడ్పీ స్కూల్లో వీర్ బాల దివాస్ ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 26న ప్రతి ఏటా దేశంలో సిక్కులు వీర్ బాల్ దివస్ జరుపుకుంటారని తెలిపారు. సిక్కు గురువుల్లో చివరి, 10వ గురువు గురు గోవింద్ సింగ్ జీ నలుగురు కుమారుల వీరమరణానికి నివాళిగా, వారి ధైర్యాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటారని తెలిపారు. పెద్ద, 2వ కుమారుడు చమ్‌కౌర్ యుద్ధంలో అమరులయ్యారని తెలిపారు. చిన్నవారు ఇద్దరు ఇస్లాం మతం స్వీకరించడానికి నిరాకరించి మొఘల్ గవర్నర్ చేత గోడలో సజీవ సమాధి చేయబడ్డారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎల్‌ఎస్ కో ఆర్డినేటర్ వి సత్యసాగర్, ఇంచార్జ్ హెచ్‌ఎం వైవి సుబ్బారావు, మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పి నాగమణి, ఉపాధ్యాయులు


బాల దివస్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

సిఆర్‌ఎంటిలు ఉమామహేశ్వర రావు, సాయి పాల్గొన్నారు. మండలంలోని ఉప్పుటూరు అంగన్‌వాడీ కేంద్రంలో బాల్ దివస్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ దాసరి చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్త బాలశ్యామల, ఆశా కార్యకర్త రత్నకుమారి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా డానియేలు జోసఫ్

ప్రజాశక్తి - చీరాల

మునిసిపాలిటీ కమిషనర్ గా డానియేలు జోసఫ్ నియమితుల య్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న డానియేలు జోసఫ్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


డానియేలు జోసఫ్

ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి - పామూరు

భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని గుజ్జుల యలమందరెడ్డి భవన్ విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు ఆకుల మోహనరావు కేక్ కట్ చేయగా షేక్ నాగూరు జండా ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు నాగూరును శాలువాతో సత్కరించారు. కందుకూరు రోడ్డులోని మస్తానయ్య స్తూపం వద్ద, వివిధ ప్రదేశాల్లో, కాలనీల్లో ఎర్రజెండాలు ఎగరవేసి స్వీట్లు పంచి పెట్టారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపు కుంటున్నామని అన్నారు. కార్మికులు, రైతులు,


కేక్ కట్ చేస్తున్న ఆకుల మోహనరావు

పేదల పక్షాన నిలిచిన సిపిఐ తన సిద్ధాంతానికి ఎప్పుడూ వెనకడుగు వేయలేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, పేరం రఘునాథరెడ్డి, ఇర్రి వెంకటరెడ్డి, ప్రసాదు, చలివేంద్ర సుబ్బారావు పాల్గొన్నారు.

సంయుక్త సర్వే అమలుపై సదస్సు

ప్రజాశక్తి - నగరం

పంచాయతీల అభివృద్ధిలో కీలకమైన సంయుక్త సర్వే, గ్రామ పంచాయతీ స్వంత ఆదాయ వనరుల పెంపుదలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఎంపిడిఒ బి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. డ్రోన్ సర్వే ద్వారా గ్రామాల్లోని ఇళ్ల స్థలాలు, ఆస్తుల సరిహద్దులు ఖచ్చితంగా గుర్తించనున్నట్లు తెలిపారు. స్వామిత్ర సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. సిబ్బంది కోరిన సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని రావినూతలలో ఆటో ఢీ కొని తంగిరాల వంశీ (24) గురువారం రాత్రి మృతి చెందారు. బల్లికురవ మండలం చిన్న మల్లాయపాలెం నుండి రావినుతల వచ్చే క్రమంలో రావినూతల పెట్రోల్ బంకు వద్దకు రాగా ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొన్నట్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు వైద్యశాలకు తీసుకుని వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు బల్లికురవలో గ్రానైట్‌లో మార్కింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య, రెండు నెలల బాబు ఉన్నారు. కొరిసపాడు స్టేషన్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాబ్‌మేళాలో 67 మంది ఎంపిక

ప్రజాశక్తి - నగరం

ఐడియా జెన్ టెక్నాలజీస్ అండ్ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌విఆర్‌ఎం డిగ్రీ కళాశాల్లో ఈనెల 26న క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి తెలిపారు. 200 మంది హాజరు కాగా 67 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ తెలిపారు. అలెస్ట్ బిజినెస్ సొల్యూషన్స్, మాస్టర్ మైండ్, టాటా ఎలక్ట్రానిక్స్, ఇమ్మడి సిల్వర్ జ్యువెలరీ, శ్రీరామ్ చిట్స్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్స్, శ్రీరామ్ టెక్నాలజీస్ మొదలగు 7 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నట్లు ఆఫీస్ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు తెలిపారు. కంపెనీల అవసరాలకు తగిన


జాబ్‌మేళా నిర్వహిస్తున్న దృశ్యం

విధంగా విద్యార్థులు నైపుణ్యం అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ నైపుణ్యం కూడా అవసరమని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధిఐ చేసేందుకు పోటీపరీక్షల శిక్షణ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఉండాలని సూచించారు. ఎంపికైన వారిలో 44 మంది విద్యార్థినులు ఎంపికవడం అభినందనీయమని అన్నారు.

నోటరీగా ఈశ్వరరావు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని చిలకవారిపాలెంకి చెందిన మోర్లపాప ఈశ్వరరావును నోటరీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆయన 2008 నుంచి న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. ఆయన ఎవిఆర్ డిగ్రీ కళాశాల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసి అనంతరం గుంటూరు ఎసి కళాశాల్లో లా డిగ్రీ పూర్తి చేసి న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ నెల 4 నుంచి అమల్యే నియమాక ఉత్తర్వులు 5ఏళ్ళ కాలం పాటు అమల్లో ఉంటాయని అన్నారు. నోటరీగా నియమాకమైన పాపేశ్వరావును పలువురు న్యాయవాదులు అభినందించారు.

ప్రజాశక్తి
శనివారం 27 డిసెంబర్ 2025

గ్రామాల్లో మౌలిక వసతులకు నిధులు

ప్రజాశక్తి - బాపట్ల



ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

నియోజకవర్గంలోని గ్రామల్లో మౌలిక వసతుల రూపకల్పనకు రూ.12 కోట్లు మంజూరైనట్లు శాసన సభ్యులు నరేంద్ర వర్మ తెలిపారు. ఆయా నిధులతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా అధికారులు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈనెల 27న శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ ఆధునీకీకరణతోపాటు అత్యవసరంగా పంచాయతీల్లో చేపట్టే పనులకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద విడుదలైన నిధులతో గ్రామంలో అభివృద్ధికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో ఒక పండుగ వాతావరణంలో పల్లె సీమల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు.

తప్పిపోయిన పాపను తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

ప్రజాశక్తి - ఇంకొల్లు



పాపతో ఇంకొల్లు ఎస్ఐ జి సురేష్

మండల కేంద్రమైన ఇంకొల్లులో నాలుగేళ్ల చిన్నారి పాప తప్పిపోగా గంట వ్యవధిలో ఇంకొల్లు పోలీసులు వెతికి తల్లి వద్దకు చేర్చిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎస్ఐ జి సురేష్ సమాచారం మేరకు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపాన అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే దేవరకొండ ఊహశ్రీ శుక్రవారం కూడా అంగన్‌వాడి కేంద్రానికి వెళ్ళింది. అయితే శుక్రవారం అంగన్‌వాడి కేంద్రం సెలవు కావడంతో తిరిగి ఇంటికి పోలేదు. తల్లి మధులత ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి సురేష్ ఆధ్వర్యంలో గంట వ్యవధిలోని ఆచూకీ కనుగొని తల్లికి అప్పగించారు.

నేడు పల్లె పండుగకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఈనెల 28 ఆదివారం వరకు కలెక్టర్ సూచన మేరకు మండలంలోని పరిటాల వారిపాలెం, కుందుర్రు, మామిళ్ళపల్లి, కొమ్మాలపాడు, ఏల్చూరు, అడవిపాలెం, వెల్లలచెరువు, కామేపల్లి, పుట్టావారిపాలెం పంచాయతీల్లో జరిగే పల్లె పండుగ2లో భాగంగా శంకుస్థాపన ఉంటుందని ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు. ఆయా గ్రామాల్లో శంకుస్థాపనకు గ్రామ పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

ధూళిపూడిలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - నగరం

ఫోకస్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ధూళిపూడిలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కె కిషోర్ దాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్యశిభిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కె అరుణరాణి (ఆప్టమిక్ అసిస్టెంట్), మేరీ, లక్ష్మి, భూమిక, రవితేజ పాల్గొన్నారు.

31న మండల సమావేశం

ప్రజాశక్తి - పర్చూరు

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 31న బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమావేశం హాల్లో ఎంపీపీ మేక ఆనంద కుమారి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ గురువారం తెలిపారు. సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

ఆలయ పునర్నిర్మాణం పాదయాత్ర

ప్రజాశక్తి - కనిగిరి



విరాళం అందజేస్తున్న నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి

మండలంలోని యడవల్లిలో 40ఏళ్లుగా పూజలకు నోచుకోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ఆంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం చేపట్టి పూర్వ వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు గ్రామానికి చెందిన టిడిపి నియోజకవర్గ నాయకులు నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ పనులు విజయవంతం కావాలని కోరుతూ ఎడవల్లి నుంచి మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర శుక్రవారం చేపట్టారు. ఎడవల్లి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు తనవంతుగా రూ.4 లక్షల విరాళం దేవాదాయ శాఖ అధికారి కొండారెడ్డికి చెక్కు రూపంలో అందజేశారు. పాదయాత్ర బృందానికి కనిగిరి ఎస్ఎల్ఎన్ హ్యాపీ హోమ్స్ ఎండి కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి ద్వారా కత్తులపల్లి వెంకటేశ్వర రెడ్డి రూ.1 లక్ష విరాళంగా ఈఒ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఈఒ కొండారెడ్డి మాట్లాడుతూ ఎడవల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునర్నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన రూ.80 లక్షల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఏరువారిపల్లికి చెందిన బెజ్జం వెంకటేశ్వరరెడ్డి రూ.10వేలు, చోట గోగులపల్లికి చెందిన షేక్ నజీర్ రూ.5 వేలు విరాళం అందించారని అన్నారు. గ్రామానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి టివిఎస్ కంపెనీ ద్వారా రూ.5 లక్షల విరాళం అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో మూల రమణారెడ్డి, సిద్ధాటపు వెంకటరెడ్డి, మేడం ఎరుకలరెడ్డి, వరికూటి హరికృష్ణరెడ్డి, ఓబులురెడ్డి, నరేష్‌రెడ్డి, కొంపల్లి సురేంద్ర, చల్ల మాలకొండరడ్డి పాల్గొన్నారు.

వంగవీటికి ఘన నివాళి

ప్రజాశక్తి - నగరం

మండల కేంద్రంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన నేత చందు సాంబశివరావు, పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు హాజరై వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో మాట్లాడిన నేతలు మాట్లాడుతూ విజయవాడలో పుట్టి పెరిగిన వంగవీటి రంగా జీవితం పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమైందని అన్నారు. కార్యక్రమంలో నగరం సర్పంచి ఇంకొల్లు రామకృష్ణ, వెంకటేశ్వరరావు, ఈదుపల్లి ఛానల్ నీటి తీరువా అధ్యక్షులు చింతల వీరయ్య పాల్గొన్నారు.

బాపట్ల : వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా భీమావారిపాలెంలోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, జనసేన నాయకులు తులసీ కుమారి, విన్నకోట సురేష్, అంజనేష్, జిట్టా శ్రీనివాసరావు, భీమా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక బొమ్మల సెంటర్లోని రంగా విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సంసుద్దీన్, జనసేన అధ్యక్షులు వి అజయ్, డైరెక్టర్ కోడూరి శేష బ్రహ్మాచారి, పిఎసిఎస్ విన్నకోట సతీష్, టి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, అబ్రహం, ఎ మధు, ఒగ్గిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్ : స్థానిక టిడిపి కార్యాలయంలో వంగవీటి మోహనరంగ 37వ వర్ధంతి నిర్వహించారు. వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, జనసేన నాయకులు జానపాటి రాజా, పఠాన్ ఖాజా, ఇండ్ల వెంకట సత్యం, బోయిన రాయుడు, పాలిశెట్టి సత్యం, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, యాళ్ల వెంకటనారాయణ, తోట పవన్, సంగిశెట్టి కిరణ్, గువ్వల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వంగవీటి మోహనరంగా ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని నీటి సంఘం అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు కోరారు. మంగళగిరి మండలం విప్పటంలో 37వ వర్ధంతిని సందర్భంగా నూతనంగా నిర్మించిన వంగవీటి రంగా విగ్రహావిష్కరణ చశారు. విప్పడం గ్రామంలో రంగా విగ్రహావిష్కరణ చేపట్టటం అభినందనీయమని అన్నారు.

రేపల్లె : వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ టౌన్‌లోని రంగా విగ్రహానికి ఎంసి చైర్మన్ అనురాధ భాస్కర్ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మత్తి భాస్కరరావు, జనసేన నాయకులు పుషడపు నాని, బత్తుల మల్లి, పీరంశెట్టి వాసు, సూరిబాబు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలి

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్



పారిశుధ్యం పరిశీలిస్తున్న అధికారులు

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు, ప్రజల కు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రత్యేక అధికారి డిఎల్డిఒ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఆనికాలపల్లిలో త్రాగునీరు, పారిశుధ్యం పరిశీలించారు. ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించా లని చెప్పారు. త్రాగునీటి సమస్యలు ఎత్త కుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నల్లమడుగుల సచివాలయం తనిఖీ చేశారు. సకాలంలో విధులకు హాజరవు తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని తెలి పారు. ఇంటి పన్ను వసూలు పూర్తిచేయాలని చెప్పారు. గ్రామాల్లో ఆర్థిక వనరులు ఉంటే పారిశుద్యం, వీధి దీపాలు, తాగునీరు అందించేందుకు అవకాశాలు విస్తృత మైనట్లు తెలిపారు. పారిశుద్యం బాగుంటూ వ్యాధులు రావన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వి ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఉన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

శింగరకొండ ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఒంగోలు చెందిన ఓగిరాల వెంకట ప్రసాదరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శ్రీదేవి, కుమారుడు కళ్యాణ చక్రవర్తి కామాక్షి, మనవరాలు జయవర్ధని, సాత్వికలు దేవస్థానం అభివృద్ధికి గాలి గోపురాలు, ప్రకార మండపాలు కట్టుబడికి రూ.1,11,116 లను పాలక మండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకరరావు ద్వారా శుక్రవారం అందజేశారు. వీరికి దేవస్థాన వేద పండితులు స్వామివారి ప్రసాదం, స్వామివారి పటం, శేష వస్త్రం ఇచ్చి సత్కరించారు. వేద పండితులు సుదర్శనం సీతారామాంజనేయ చార్యులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్వైజర్ పార్వతి

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని నద్ది మల్లాపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువాజిపేట సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'బాల్య వివాహ ముక్తి భారత్' కార్యక్రమాన్ని 100 రోజుల పాటు గ్రామాల్లో అమలు చేసి తల్లి, దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం2006 గురించి వివరించారు. బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కార్యకర్తల విధులు, నెలసరి నివేదికలపై సమీక్ష నిర్వహించారు.



మాట్లాడుతున్న కనిగిరి సిఐ శ్రీనివాసరావు

హెల్మెట్ ధరించడంపై అవగాహన

ప్రజాశక్తి - పీసీపల్లి

ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని సిఐ యు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెద అలవలపాడు వద్ద రోడ్డు భద్రత గురించి ట్రాక్టర్ల యజమాలు, ద్విచక్ర వాహనదారులతో మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీల పెరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లతోపాటు ద్విచక్రవాహనదారులకు సైతకం లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. మితిమీరిన వేగం వెళ్లవద్దని చెప్పారు. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దని సూచించారు. ట్రాక్టర్ ట్రాలీలు వదులుకుని వెళ్లవద్దని చెప్పారు. ఇసుక తరలింపు ట్రాక్టర్లు ఇసుకలోడుపై పట్టలు కట్టుకోవాలని చెప్పారు. నిబంధనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ జి కోటయ్య ఉన్నారు.

అనారోగ్యంతో పోలీసు 'టైగర్' మృతి

పోలీసు లాంఛనాలతో జాగిలానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పోలీసు భద్రతా విభాగంలో 2017 సంవత్సరం నుండి విశేష సేవలు అందించిన పోలీసు స్నిఫర్ జాగిలం 'టైగర్' అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. 'టైగర్' మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెదుళ్లపల్లిలో ఉన్న డాగ్ కెన్నెల్ భవనంలో ఉంచిన "టైగర్" పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి.. గౌరవ వందనం సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు లాంఛనాలతో ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. 'టైగర్' స్నిఫర్ జాతికి చెందిన మగ జాగిలం. ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ బాపనేశ్వర్ 2017 సంవత్సరం నుండి జాగిలానికి హ్యాండ్లర్‌గా



పోలీస్ 'టైగర్'కు నివాళులర్పిస్తున్న ఎస్పీ

వ్యవహరించారు. "టైగర్" జాగిలం అందించిన సేవలకు గానూ రూ. 25 వేలు నగదు బహుమతి అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఆర్. డిఎస్పీ పి. విజయసారథి, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, డాగ్ హ్యాండ్లర్లు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి కోసం కృషి

కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా అభివృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్టీలు, దివ్యాంగుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అక్కడి కక్కడే వాటికి ఆయన పరిష్కార మార్గం చూపారు. దివ్యాంగులు, ఎస్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తమ వంతు సహాయం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, డ్వామా పి డి.విజయలక్ష్మి, డి ఈ ఓ.డి.శ్రీనివాస్, సి పి ఓ.ఏ .షాలెం రాజు, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ పీడిలు రాధామాధవి, వెంకటేశ్వర రావు, మార్క్ ఫెడ్ డి యం.కరుణశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చిత్తశుద్ధితో పనిచేయాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మత్తు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. మత్తు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం జరిగింది. గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి బాపట్ల జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మూడో స్థానంలో రావడానికి అధికారులు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా తప్పించగలిగామన్నారు. గుర్తించిన 71 ప్రాంతాలలో చిల్లచెట్ల తొలగింపు, సీసీ కెమెరాలు ఏర్పాటు, వినియోగంలో లేని భవనాలపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తోందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలను పోలీసులు గుర్తించారన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు నియంత్రణపై చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. గంజాయి ఉత్పత్తులు పూర్తిగా అరికట్టామన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి సైతం అరికట్టామన్నారు. ఆ రాష్ట్రం నుంచి పనులపై జిల్లాకు వచ్చిన కూలీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు, డీఎస్పీలు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- నేర ప్రవృత్తి విడనాడక పోతే పీడీ చట్టం
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిపక్షంలో పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ శుక్రవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, వివిధ కేసులలో సీజ్ చేయబడిన ప్రాపర్టీని భద్రపరిచే గది, ఉమెన్ హెల్ప్ డెస్క్ తదితర విభాగాలను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన



బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ ఉమామహేశ్వర్

కాల్స్ కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆరా తీశారు. పోలీసు సిబ్బంది జవాబుదారీతనంతో వ్యవహరించి, అత్యవసర కాల్స్‌కు వేగంగా స్పందించాలని, అత్యవసర కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బాపట్ల జిల్లాలో రౌడీ కార్యకలాపాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం.శ్రీనివాసులు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎక్సైజ్ అధికారిగా నరేష్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సి హెచ్. నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న నరేష్‌కుమార్

కలెక్టరేట్ లో కలిసి మొక్కను అందించారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఐక్యతతోనే సాంఘిక న్యాయం

ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తేవాలంటే ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (ఐఎల్‌పి)ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు బలపరచాల్సిన అవసరం ఉందని ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఒంగోలు మూడు బొమ్మల సెంటర్‌లో జరిగిన ఐఎల్‌పి వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా ఫూలే, గౌతమ బుద్ధుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎల్‌పి జిల్లా అధ్యక్షులు కట్ట వరప్రసాద్, ఎస్‌డీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌కే సత్తార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎల్‌పి జిల్లా కార్యదర్శి పిల్లి కోటేశ్వరరావు, దాసరి సంగీతరావు, జాలరామయ్య, సుబ్బారావు, కేఎన్‌పీఎస్ నాయకులు జె. సుబ్బారావు, దళిత మహిళా సంఘం నాయకురాలు దాసరి అన్నమ్మ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కార్మికులు ఐక్యం కావాలి

- సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి
- ప్రచార జాతాలు ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

హక్కులు సాధించుకోవడానికి కార్మికులు ఐక్యం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ పిలుపు నిచ్చారు. సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం సెంటర్లో ప్రచార జాతను సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సయ్యద్ హనీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై మాలకొండయ్య, మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరావు, మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శ్రీనివాసులు, పిచ్చిరెడ్డి, మాహబ్బుభాని, పాల్గొన్నారు.



టంగుటూరులో ప్రచార జాతాలో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

కురిచేడు: సిఐటియు ప్రచార జాతా పామూరు నుండి కురిచేడుకు చేరుకుంది. కురిచేడు సెంటర్లో మండల గౌరవ అధ్యక్షులు సందు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్ నాయకులు కమిటీ అశోక్ కుమార్ పాపయ్య జార్జి ఆశా వర్కర్లు అంకమ్మ గౌస్య తదితరులు పాల్గొన్నారు

దొనకొండ: సిఐటియు ప్రచార జాతా దొనకొండ చేరుకుంది. మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కుందుర్తి నర్శింహులు, కొండా ఫ్రాన్సిస్, సంతోష్‌కుమార్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: సిఐటియు ప్రచారజాతా కనిగిరికి చేరుకంది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, నాయకులు రాయళ్ల మాలకొండయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పి.నరేంద్ర, ఏడుకొండలు, శాంతకుమారి, పట్టణంలోని ఆటోవర్కర్స్ యూనియన్, ఎఫ్‌సిఐ ముఠా కార్మికుల యూనియన్, కార్మికులు పాల్గొన్నారు.

దర్శి: దర్శికి వచ్చిన సిఐటియు ప్రచార జాతాకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో కెవి.పిచ్చయ్య, నారాయణ, ఆదినారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

సంతనూతలపాడు: ప్రజా ఉద్యమాలను పాలకులు అణచి వేస్తున్నారని సీఐటీయు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిఐటియు ప్రచార జాతా సంతనూతలపాడుకు చేరింది. జాతా నుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు, జిల్లా కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఆదినారాయణ, పలతోటి శ్రీమన్నారాయణ,దారా శీను, సుబ్బారావు, వాసు తదితరులు పాల్గొన్నారు

చీమకుర్తి: సిఐటియు ప్రచార జాతా చీమకుర్తికి చేరుకుంది. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐ టియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, మండల కన్వీనర్ శీలం ఆదినారాయణ, బిందె ఆంజనేయులు, శంకర్, వెంకయ్య ,నాగరాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండపి: సిఐటియు ప్రచార జాతా కొండపి మండలానికి చేరింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, గంటెనపల్లి శ్రీనివాసులు, టి.రాము, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కేజీ మస్తాన్, రైతు సంఘం జిల్లా నాయకులు బ్రహ్మయ్య, ఐద్వా జిల్లా నాయకులు విశ్రాంతమ్మ, సిఐటియు నాయకులు రూబెన్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: సిఐటియు ప్రచార జాతా టంగుటూరు చేరుకుంది. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు టి.రాము, వి.మోజెస్, గ్రామ పంచాయతీ నాయకులు పారాబత్తిన, శ్రీనివాస్, మెడికల్ అండ్ హెల్త్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

శింగరాయకొండ: సిఐటియు ప్రచార జాతా శుక్రవారం శింగరాయకొండలోని కందుకూరు రోడ్లో బొమ్మల సెంటర్‌కు చేరుకుంది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటలపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, నాయకులు బంకా సుబ్బారావు, టంగుటూరి రాము, టి.రామ్మూర్తి, నక్క శీను, సతీష్, అశోక్, లక్షణ్, కోటపాటి నారాయణ, సతీష్ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: సిఐటియు ప్రచారజాతా ఉప్పుగుండూరుకు చేరుకుంది. బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జి.శ్రీనివాసరావు, బంకా సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, ఎన్.రామారావు, జి.బసవపున్నయ్య, పెద్దబ్బాయి, ఎం.వెంకటేశ్వర్లు, కె.శ్రీను, యు.నాగేశ్వరరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.